# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్




ఆదివారం | 25 | జూన్ | 2023 | పేజీలు : 7


## టీఎస్ఆర్ఈఆర్ఏ ఛైర్‌పర్సన్‌ను కలిసిన సండ్ర



**సత్తుపల్లి టౌన్, జూన్ 24 ( మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీఎస్ఆర్ఈఆర్ఏ) ఛైర్పర్సన్గా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఎన్ సత్యనారాయణ నిమితులవ్వగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య , మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్ , కమిషనర్ కె. సుజాత హైదరాబాద్ నందు వారి కార్యాలయంలో కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రచురించిన పట్టణ ప్రగతి 'ప్రగతి నివేదికను' వారికి అందజేసారు.

# మారనున్న సమీకరణాలు



- నేడు ఢిల్లీకి వెళ్లనున్న పొంగులేటి
- జిల్లాలో అనుచరుల వరుస సమావేశాలు
- 2న భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం?
- రేణుకా వర్గం నేతలు గుర్రు
- అసంతృప్తులను ఎలా చల్లారుస్తారో..?

**ఖమ్మం, జూన్ 24(మనం బ్యూరో) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారనున్నట్లు కనిపిస్తోంది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరికతో కాంగ్రెస్ బలోపేతం అవుతుందనే రాజకీయ పరిశీలకుల అభిప్రాయం పక్కన పెడితే ఇప్పటి వరకు ఆ పార్టీని నమ్ముకున్న ఉన్న నాయకుల పరిస్థితేంటనేది ఆగమ్యగోచరంగా మారింది. మరో పక్క పొంగులేటి అనుచరులు రెండు రోజుల నుండి వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌లోకి పొంగులేటి చేరనున్న సందర్భంగా జరిగే సభను జయప్రదం చేయాలని కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు.

గత ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను గెలపొందింది. ఎన్నికల తర్వాత పలువురు ఎంఎల్ఏలు అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ అభ్యర్థులే గెలుపొందుతూ వచ్చారు. ఈ సారి పదికి పది సీట్లు గెలిచి కేసీఆర్‌కు కానుకగా అందించాలని ఆ పార్టీ నాయకులు చెబుతున్న తరుణంలో మాజీ ఎంపీ పొంగులేటి బయటకు రావడం బిఆర్ఎస్‌కు మింగుడుపడని అంశంగా మారింది. ఏకంగా కేసీఆర్‌పైనే విమర్శలు గుప్పిస్తూ పొంగులేటి స్టేట్‌మెంట్లు ఇవ్వడం సామాన్య కార్యకర్తలను సైతం విస్మయానికి గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో పొంగులేటి కాంగ్రెస్‌లో చేరే అంశం దాదాపు ఖరారైన సందర్భంగా ఆయన వల్ల ఎవరికి నష్టం అనే లెక్కల్లో రాజకీయ పండితులు మునిగితేలారు. పొంగులేటి వల్ల తమకెలాంటి నష్టమూ లేదని అధికార 2లో..

# గ్రూప్-4 పరీక్షల నిర్వహణకు సన్నద్ధం

### అధికారులతో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ సమీక్ష



**ఖమ్మం, జూన్ 24(మనం బ్యూరో):** జూలై 1న నిర్వహించే గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై పూర్తి అవగాహనతో సమర ్ధవంతంగా నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ తెలిపారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో పరీక్షల కేంద్రాల సూపరింటెంట్లు, లైజన్ అధికారులతో గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు 163 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 49,781 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. జులై,1 న జరిగే పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. టి.ఎస్.పి.ఎస్.సి నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు. పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించే ముందు వారి వద్ద సెల్ఫోన్లు కాని ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ లేకుండా క్షుణ్ణంగా తణిఖీ చేసి పంపించాలన్నారు. అభ్యర్థులతో 2లో..

# 30 నుండి పోడు భూములకు పట్టాలు

### పంపిణీ చేయనున్న మంత్రులు హరీష్ రావు, పువ్వాడ
### పోడు రైతులకూ రైతుబంధు సాయం
### సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు : మంత్రి పువ్వాడ



**ఖమ్మం, జూన్ 24(మనం బ్యూరో) :** ఈ నెల 30 నుంచి పోడు భూములకు పట్టాలను పంపిణీ చేయనున్నారు. అటవీ భూములపై ఆధారపడిన వారికి భూ యాజమాన్య హక్కులు కల్పించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసింది. గతంలోనే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 406369 ఎకరాలకు గాను 151146 పోడు రైతులకు పట్టాలు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో అత్యధికంగా పోడు వ్యవసాయం ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,51,195 ఎకరాలకు గాను 50,595 మంది గిరిజనులకు మంత్రి హరీష్ రావుతో కలిసి పువ్వాడ అజయ్ కుమార్ పట్టాలు పంపిణీ చేయనున్నారు. అదే రోజు నియోజకవర్గాల వారీగా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు పోడు పట్టాలను అందించనున్నారు.

**అటవీ భూముల పరిరక్షణే ధ్యేయం : పువ్వాడ**

భవిష్యత్తులో అటవీ భూముల పరిరక్షణే ధ్యేయం గా అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసిందని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. పోడుకు పట్టాలు ఇచ్చిన తర్వాత ఇకపై అంగుళం భూమి ఆక్రమణలకు గురి కాకుండా పక్కాగా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దశాబ్దాల పాటు పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ పట్టాల కోసం ఎదురు చూస్తున్న పోడు రైతుల కలను సీఎం కేసీఆర్ సాకారం చేసారని, ఈ మేరకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన సిపిఎం ప్రతినిధి బృందం

## సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్



**నేలకొండపల్లి , జూన్ 24(మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలంలోని సింగారెడ్డి పాలెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శనివారం సిపిఎం మండల కమిటీ ప్రతినిధి బృందం సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న బాత్రూమ్స్, టాయిలెట్స్, డైనింగ్ హాల్ తదితర విభాగాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంతో ఆఫీస్ ఇంచార్జ్ సాయికిరణ్ కు సమస్యలపై వివరించారు. తక్షణమే కళాశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైన మౌలిక వసతి సదుపాయాలు కల్పించాలని, పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని, బాత్రూమ్స్ టాయిలెట్స్ ను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత వానకాల సీజన్లో పాఠశాలలో వర్షపు నీరు బయటకు తరలించేందుకు ఏర్పాటు చేయకపోవడంతో నిల్వ ఉన్న నీటిలో ఈగలు, దోమల చేరి విద్యార్థులు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నీరు నిలవకుండా



బయటకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు అందించే పాలు, టిఫిన్, భోజనంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, విద్యార్థుల్లో ప్రతిభ సామర్థ్యాలను పెంచడంతోపాటు వారిలో మానసిక వికాసం, ఆత్మవిశ్వాసం పెంచేలా ఆటలు, పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, బండి రామమూర్తి, మందడపు మురళీకృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, సిరికొండ వెంకట్రావమ్మ పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన

**మధిర,జూన్24(మనం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మధిర మండలాలోని పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వి ఆధ్వర్యంలో చిలుకూరు గ్రామ పంచాయతి సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీ ఆధ్వర్యంలో పారామెడికల్ సిబ్బంది చే ఆరోగ్య పరివేక్ష కుడు లంకా కొండయ్య బృందం సీజనల్ వ్యాధుల ముందు జాగ్రత్త చర్యలు పరిసరాల పారి శుద్ధ్యం గురించి గ్రామ ప్రజలుకు సంపూర్ణముగా వివరించారు. దోమలు పుట్టకుండా-దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించండి అని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ భారతి, నాగమణి, జిపి సెక్రటరీ మాధవి,గ్రామ ప్రజలు నిడమానూరు వంశీ మరియు ఇతర పెద్దలు, ఐకేపీ అంగన్వాడీ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం పలు వ్యాదుల గురించి తెలియపరిచే ఆరోగ్యరక్షణ చిత్రపటాల గురించి వాటిని ప్రదర్శనగా అవగాహన పరిచినారు.

## 25న సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు

**తిరుమలాయపాలెం, జూన్ 24 (మనం న్యూస్) :** జూన్ 25న తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగే సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను కోరారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం వల్లపు కోటయ్య అధ్యక్షతన జరిగింది శ్రీను మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు వర్తమాన రాజకీయాలు మార్క్ లిస్ట్ పార్టీ సైద్ధాంతిగా అవగాహనపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు కార్యకర్తలను చైతన్య పరచడం కోసం ఈ శిక్షణ తరగతులను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. 26న ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున తహశీల్దార్కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్ తురక వెంకన్న పూలబోయిన ముత్తయ్య కొమ్ము వెంకన్న బచ్చలకూర రాములు సోమపొంగు రాము బొజ్జో ముత్తయ్య నాగాటి సురేష్ రామకృష్ణ మద్దినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనుల పెండింగ్ డబ్బులు ఇవ్వాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు

**తిరుమలాయపాలెం, జూన్ 24 (మనం న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ నెల 26న మండల కేంద్రంలో ఉపాధి హామీ పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని, ఉపాధి కార్మికులకు రక్షణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 26వ తారీఖున తిరుమల పాలెం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ధర్నా ఉంటుందని ఈ ధర్నా జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, ఈవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలయపాలెం మండలం లో ఈరోజు చంద్రు తండా మేకల తండా గ్రామాల్లో ఉపాధి హామీ పనులు పరిశీలిస్తున్న ఉపాధి కార్మికులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందర్భంగా కార్మిక సంఘం మండల కార్యదర్శి అంగిరేకుల నరసయ్య అధ్యక్షుడు జరిగిన సభలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న యర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్ లు మాట్లాడుతూ మండలంలో ఇల్లు ఇళ్ల స్థలాలు లేనివాళ్లు, రేషన్ కార్డులు రానివాళ్లు, అన్ని రకాలుగా అర్హులుగా ఉండి పింఛన్ రానటువంటి వాళ్ళు, రైతుబంధు దళిత బంధు కూలీ బంధు, త్రాగునీటి సమస్య, ఉపాధి హామీ సమస్యలు, నిరుద్యోగ భృతి, పైలేరియా, తదితర సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేయునట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నెరసుల వెంకటేష్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నాగాటీ సురేష్, నాయకులు బాలు, అరుణ, పిక్య తదితరులు పాల్గొన్నారు.

## మారనున్న సమీకరణాలు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ చెబుతున్నా...ఎక్కడో ఏదో మూలన కార్యకర్తలను కీడు శంకిస్తున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్కు పొంగులేటి చేరిక వల్ల లాభమా, నష్టమా అనేది పక్కన పెడితే ఆ పార్టీలో మాత్రం జోష్ పెరుగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అదే సందర్భంలో పొంగులేటి చేరికను వ్యతిరేకిస్తూ మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి ఢీల్లీలోనే మకాం వేశారు. ఇటీవల పాదయాత్రలో అనారోగ్యానికి గురైన సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్కను పొంగులేటి కలవడంతో రేణుక వర్గానికి మింగుడు పడడం లేదు. ఇప్పటికే జిల్లాలో భట్టి విక్కమార్క, రేణుకాచౌదరి గ్రూపులుగా కాంగ్రెస్ విడిపోయి ఉంది.

**పొంగులేటి అనుచరుల వరుస సమావేశాలు**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి అనుచరులు రెండు రోజుల నుండి సమావేశమవుతూ కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. జూలై 2న జరిగే సభను జయప్రదం చేయాలని కోరుతున్నారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ వెనుక భాగంలో సభ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. శనివారం ఆ ప్రధేశాన్ని పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్ఛార్జి తుంబూరు దయాకర్రెడ్డి సందర్శించారు. అదే సందర్భంగా ఆదివారం ఢిల్లీకి పొంగులేటి, మాజీ మంత్రి జూపల్లి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా రాహుల్గాంధీని కలిసి ప్రస్తుత పరిస్థితులను వివరించనున్నారు. మొత్తంగా పొంగులేటి చేరితో కాంగ్రెస్లో జోష్తో పాటు కొంత అసంతృప్తి జ్వాల కూడా ఎగసిపడనుంది. మరి ఆ అసంతృప్తులను అధిష్టానం ఎలా సంతృప్తి పరుస్తుందో వేచి చూడాల్సిందే.

## గ్రూప్-4 పరీక్షల

(మొదటి పేజీ తరువాయి)

పాటు ఇన్విజిలేటర్లకు కూడా సెల్ఫోన్ అనుమతించవద్దని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్స్, లైజన్ ఆఫీసర్లు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మరో రెండు రోజుల్లో లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండ్లతో సమీక్షించడం జరుగుతుందన్నారు. ముందుగా కేటాయించిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షా కేంద్రంలో వసతులు, సి.సి కెమెరాలు పనితీరును పర్యవేక్షించాలన్నారు. అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు, ఓ.ఎం.ఆర్ షీట్లను ఇచ్చే సమయంలో అభ్యర్థులకు బబ్లింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. బబ్లింగ్లో ఏ మాత్రం పొరపాటు జరిగినా పరిగణలోకి తీసుకోవడం జరగదన్న విషయాన్ని తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, పరీక్షా విభాగం సూపరింటెండెంట్ మదన్గోపాల్, సత్యనారాయణ, తహశీల్దార్లు ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ ఆఫీసర్లు, పాల్గొన్నారు.

## పకడ్బంధీగా గ్రూపు - 4 పరీక్షల నిర్వహణ

### అదనపు కలెక్టర్ డేవిడ్

**మహబూబాబాద్ జూన్ 24 (మనం ప్రతినిధి):** గ్రూపు 4 పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఒకరోజు ముందుగానే పరీక్షాకేంద్రం ను సందర్శించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు.జులై ఒకటో తారీకు నుండి నిర్వహించబోయే గ్రూపు 4 పరీక్షలపై అదనపు కలెక్టర్ డేవిడ్ ఒక ప్రకటనలో పేర్కొంటూ గ్రూపు -4 పరీక్షలకు జిల్లాలో 14 207 అభ్యర్థులు పరీక్షలు వ్రాయుచున్నందున 46 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఉదయం 9.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల లోనికి అనుమతిస్తామన్నారు. అదే విధంగా మధ్యహన్నాం 1 గంట నుండి 2.15 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఇస్తామన్నారు.పరీక్షా కేంద్రాలను పర్యటించి మౌలిక వసతుల కల్పనపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీసీ అధికారులు పరీక్షల సమయాలలో బస్సులను సకాలంలో నడిపే విధంగా అదేశించామన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని అధికారులను అదేశించామన్నారు.

## పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న నాగార్జున పాఠశాల

### ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు ఆధ్వర్యంలో స్కూల్ లో ధర్నా

**కురవి, జూన్ 24 (మనం న్యూస్) :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న నాగార్జున స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు సంఘాల ఆధ్వర్యంలో పుస్తకాలు అమ్ముతున్న గది ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాగార్జున స్కూల్ యాజమాన్యం తమకు ఇష్టం వచ్చిన ధరలకు పేద విద్యార్థులకు అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్నారు. విద్యార్థులకు పుస్తకాలు కొనలేక చదువు అందని ద్రాక్ష గా మారింది అన్నారు. ఎంఈఓ పత్రిక ప్రకటన ఇచ్చిన వాటిని పట్టించుకోకుండా పుస్తకాలు అమ్ముతున్నారు. తక్షణమే నాగార్జున పాఠశాల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జ్యోతి బసు, పిడిఎస్యు నాయకులు గుగులోతు కళ్యాణ్, మురళి,వీరెందర్,వాసు,జశ్వంత్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 24 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పోలీసు, ఫారెస్ట్, ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులకు వాళ్ళ యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారు. పోలీసు అధికారుల తో పెండింగ్ కేసులలో కేసు ప్రాపర్టీ డిపాజిట్ వెంటనే అమలు జరపాలని పాత కేసులను త్వరితగతిన విచారించేందుకు సాక్షులను ప్రవేశపెట్టవలసినదిగా సూచించారు. ఎక్సైజ్ కేసులలో వారంట్ లను అమలు పర్చాలని సూచించారు. న్యాయమూర్తులు జి భానుమతి, ఆడెపు నీరజ, బత్తుల రామారావు, ఏ సుచరిత, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ అశోక చక్రవర్తి అసిస్టెంట్ ప్రొహిబెషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ టీఎం కరంచంద్, కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్, కొత్తగూడెం టౌన్ రూరల్ ఇన్స్పెక్టర్లు ఏం కరుణాకర్, తోగేటి రమేష్ కుమార్,ఏం అబ్బయ్య,భద్రాచలం జైలు సూపర్డెంట్ జె.ఉపేందర్, ఇల్లందు జైలు సూపరిండెంట్ ఎన్.చంద్రశేఖర్,



ఫారెస్ట్ రేంజ్ అధికారులు జి ఉమా, ఎమ్.అనిల్ కుమార్, బి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ చంద్రశేఖర్, జి ప్రసాదరావు, ఎస్ సురేష్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బి.బిమ్లా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ , ఐ.నాగేశ్వరరావు, వి వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్లు సయ్యద్ షాహినా,జె.ప్రవీణ్, కే సుమన్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలోకి పడమటి తండా ప్రజలు

### నేడు సిపిఐ బహిరంగ సభ

**ఖమ్మం రూరల్, జూన్ 24(మనం న్యూస్):** ఒకప్పుడు సిపిఐకి పెట్టని కోటలాంటింది ఈ గ్రామం. మధ్యలో అనేక రాజకీయ పార్టీలు పుట్టుకొచ్చిన ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేకపోయాయి. మళ్లీ గ్రామం కమ్యూనిస్టు ఉద్యమానికి బాసటగా నిలవనుంది. రాజకీయం వ్యాపారమయమై ప్రజా ప్రతినిధులే అమ్ముడు పోతున్న ప్రస్తుత తరుణంలో ఈ గ్రామస్తులు స్వచ్ఛందంగా కమ్యూనిస్టు పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. అదే ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పడమటి తండా గ్రామం. రజబ్అలీ, పువ్వాడ నాగేశ్వరరావు శాసన సభ్యులుగా ఉన్నప్పుడు ఈ గ్రామం కమ్యూనిస్టు పార్టీకి దన్నుగా నిలిచింది. కారణాలు ఏమైనా కొద్ది కాలం కమ్యూనిస్టు పార్టీ దూరంగా ఉన్న గ్రామం ఇప్పుడు తిరిగి కమ్యూనిస్టు పార్టీలో చేరనుంది. గృహలక్ష్మి ఇంటి కోసమో, ఏదో ఒక బంధు వస్తుందనో లేదంటే అధికార పార్టీ నేతల మాయ మాటలకు ప్రజలు పడిపోతున్న రోజులివి. ఏదో ఒక ఎర వేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ప్రస్తుత తరుణంలో వాటన్నింటిని తిరస్కరించి ఎర్రజెండా నీడన ముందుకు సాగాలని పడమటి తండా గ్రామ ప్రజలు నిర్ణయించుకున్నారు. ఎర్రజెండాకు తోడుగా ఉండటానికి నిర్ణయించుకుని ఆదివారం పెద్ద ఎత్తున పార్టీలో చేరనున్నారు. గతంలో హనుమంతు కృష్ణయ్య ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా పనిచేసినప్పుడు ఈ గ్రామం మొత్తం ఆయనకు దన్నుగా నిలిచేది. తిరిగి ఆయన ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని నిర్ణయించుకున్నారు. కమ్యూనిస్టు పార్టీలోకి పడమటి తండా గ్రామస్తులకు స్వాగతం పలికేందుకు ఖమ్మం రూరల్ మండల సమితి సిద్ధమైంది. నేడు బహిరంగ పడమటి తండా గ్రామంలో సిపిఐ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. వందలాది కుటుంబాలు సిపిఐలో చేరుతున్న సందర్భంగా జరిగే ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, మండల పార్టీ కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ రూరల్ మండల నాయకులు బహిరంగ సభలో పాల్గొననున్నారు.

# కొత్తగూడెం మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయి అవార్డు

### – సన్మానించిన ప్రశాంత్ నగర్ నాయకులు

**కొత్తగూడెం, జూన్ 20 (మనం ప్రతినిధి ):** కొత్తగూడెం సానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రంగాలలో కొత్తగూడెం మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర స్తాయి అవార్డును సాధించి, రాష్ట్ర మంత్రులు కేటీఆర్ తలసాని శ్రీనివాస్ గౌడ్ తదితరుల చేతులమీదుగా అవార్డును స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ మ కాపు సీతాలక్ష్మి,ని ప్రశాంత్ నగర్ ఎంపిటిసి భూక్య రుక్మిణి బి ఆర్ ఎఫ్ నాయకులు అభినందించారు. ప్రశాంత్ నగర్ ఎంపీటీసీ బిఆర్ఎస్ నాయకులు చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి నివాసంలో శాలువాతొ కప్పి స్వీట్స్ తినిపించి ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్ అనుదీప్ .ప్రస్తుత పాలకమండలి మున్సిపల్ అధికారులు, అనధికారుల సమన్వయంతో, కృషితో, కొత్తగూడెం పట్టణ ప్రజల సహకారంతో ఇది సాధ్యమైందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించి కొత్తగూడెం మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్ర



ముఖచిత్రంపై నిలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిబి జీకే ఎస్ 11 కమిటీ సభ్యులు కాపు కృష్ణ, ప్రశాంత్ నగర్ ఎంపిటిసి రుక్మిణి బిఆర్ఎస్ నాయకులు నాగేశ్వరరావు భూక్య భీముడు నాగేష్ చంద్రమౌళి రాజేష్ కృష్ణ ప్రసాద్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువాకు ఘన నివాళులర్పించిన ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్

**తిరుమలాయపాలెం, జూన్ 24 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ ప్రాంగణంలో కవి కోకిల గుర్రం జాషువా వర్ధంతి ని ఘనంగా నిర్వహించి వారికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంబేద్కర్ గారు మాట్లాడుతూ గుర్రం జాషువా బాల్యం వినుకొండ గ్రామంలో పచ్చని పొలాల మధ్య హాయిగాసాగిందని, చదువుకోవటానికి బడిలో చేరిన తర్వాత ఉపాధ్యాయులు తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడని తెలిపారు. ఆధునిక తెలుగు కవులలో అగ్రస్థానం పొందిన విశ్వ నరుడు గుర్రం జాషువా అని పేర్కొన్నారు. ఆయన కాలంలోనే సమాజంలో



అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న అసమానతలు అవమానాలను తన కవిత రూపంలో చీల్చిచెండాదరని తెలిపారు. జాషువా రచనలు చదివి వాటిలోని సారాంశాన్ని గ్రహించి సమాజాన్ని చైతన్య పరచడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు పోలే పొంగు వెంకటేశ్వర్లు, కొమ్ము పూలే, మట్టె నాగేశ్వరావు, బచ్చలకూరి వీరభద్రం పల్లెల రాజేంద్రప్రసాద్, పోలే పొంగు నాగేశ్వరరావు ,సాల్మన్ రాజ్ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు

## నేడు 'మనవడికో లేఖ' పుస్తకావిష్కరణ

**ఖమ్మం, జూన్ 24(మనం న్యూస్) :** అమెరికాలోనున్న తన మనవడికి ఖమ్మంలోని అమ్మమ్మ రాసిన లేఖలను కలిపి తీసుకొచ్చిన 'మనవడికో లేఖ' పుస్తకావిష్కరణ ఆదివారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్లో జరుగుతుందని వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వురిమళ్ల సునంద కలం నుండి జాలువారిన ఈ పుస్తకాన్ని ప్రముఖ విద్యావేత్త, కవి మువ్వా శ్రీనివాసరావు, రిక్కాబజార్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు ఆవిష్కరించనున్నట్లు వారు తెలిపారు. అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం సమీక్ష చేయనున్నారని తెలిపారు. బాలసాహితీ వేదిక జిల్లా కన్వీనర్ కోండ్రు బ్రహ్మం అధ్యక్షతన జరుగనున్న సభకు అతిథులుగా బాలసాహితీ వేత్తలు, ప్రముఖ కవులు కన్నెగంటి వెంకటయ్య, పోతగాని సత్యనారాయణ, సయ్యద్ షఫీ వై.సుచరిత హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని, పట్టణంలోని సాహితీవేత్తలు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

## ఇంటింటికి బిజెపి

**భద్రాచలం, జూన్ 24( మనం న్యూస్):** మహాజన్ సంపర్క్ లో భాగంగా. భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరములు పూర్తయిన సందర్భంగా,



ఇంటింటికి బిజెపి కార్యక్రమం స్థానిక తాత గుడి సెంటర్ పాత మార్కెట్ ఐ టి డి రోడ్డు 152. 153. 154. 156 పోలింగ్ బూత్లలో. ఇంటింటికి కరపత్రములు పంచుతూ స్టిక్కర్లు అంటించి 90 90 90 20 24. నెంబర్లకు మిస్డ్ కాల్ ఇప్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎక్స్ ఎమ్మెల్యే కుంజ సత్యవతి. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా. జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు. మండల అధ్యక్షులు ముది శెట్టి రామ్మోహన్రావు. సోషల్ మీడియా జిల్లా కన్వీనర్. బోడ సత్యనారాయణ. మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మొక్కెర కోటేశ్వరి. మండల ప్రధాన కార్యదర్శులు చెలుబోయిన వెంకన్న త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి. యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్. మండల ఉపాధ్యక్షులు సాయి. . మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఇండియా ర్యాంకర్‌కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శుభాకాంక్షలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 24 (మనం ప్రతినిధి):** ఆల్ ఇండియా యాంకర్, బోడ పవన్ కుమార్ జేఈఈ లో ఆల్ ఇండియా ర్యాంకు 1111 సాధించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ తండ్రి వీరు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితా వాని, రామిశెట్టి రమేష్, భార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రెటరీ యాస యుగంధర్ నాయుడులు పాల్గొన్నారు.



## పెండింగ్ చలానా సకాలంలో చెల్లించండి

**మధిర,జూన్24(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని సిరిపురం వద్ద వివిధ వాహనాలపై ఎక్కువ చలానాలు పెండింగ్లో ఉండటంపై వాహనదారులకు అవగాహన కల్పిస్తూ పెండింగ్ ఉన్న వాహనాల చలానాలను వెంటనే చెల్లించ వలసిందిగా వాహనదారులకు సూచించారు రూరల్ ఎస్సై ఎండీ ఉఫాతుల్ రఫీ . వాహనదారులు భద్రతతో హెల్మెట్ ధరించి ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా వాహనాలు నడపాలని వారి సందర్భంగా తెలియజేశారు . కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జేఈఈ ఫలితాల్లో తెల్దారుపల్లి విద్యార్థిని సత్తా....

**ఖమ్మం రూరల్, జూన్ 24 (మనం న్యూస్):** మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన పాము యశస్విని జేఈఈ అడ్వాన్స్డ్ (ఐఐటీ) ఫలితాలలో ఎస్సి విభాగంలో ఆల్ ఇండియా 2569 వ ర్యాంకు సాధించింది. యశస్విని పదవ తరగతి వరకు నేలకొండపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాల్లో 10/10 జిపిఏ సాధించింది. ఇంటర్ ఖమ్మంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కళాశాలలో చదివింది. ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్డ్(ఐఐటీ) ఫలితాలలో మెరుగైన ర్యాంకు సాధించింది.ఈ సందర్భంగా యశస్వినిని కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి,గ్రామ పెద్దలు తమ్మినేని కోటేశ్వరరావు, సర్పంచ్ సిద్ధినేని కోటయ్య, శ్రీలత, జక్కంపూడి కృష్ణ, ఎల్.సురేష్, తదితరులు అభినందించారు.



# ప్రజల సమస్యల పరిష్కరించేందుకే కమ్యూనిటీ పోలీసింగ్

## ట్రైన్ ఐపీఎస్ అవినాష్ కుమార్



**మధిర,జూన్24(మనం న్యూస్):** కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజల సమస్యను తెలుసుకొని త్వరతగతిన సమస్యలు పరిష్కరించబడతాయని ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్ అన్నారు. శనివారంమధిర మండల పరిధిలోని దేశినేని పాలెం గ్రామంలో గల ప్రజలకు కమ్యూనిటీ పోలీసింగ్ పై అవగాహన ను ట్రైన్ ఐపీఎస్ అవినాష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు, హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రయోజనాలు, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని, డయల్ 100 , షీటీం, ఫ్రెండ్లీ పోలీసింగ్ మొదలైన అంశాలపై ఈ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. దీని ద్వారా అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సమాచారం ఇవ్వడం పెండ్లి పోలీసుల భాగమని తో పోలీసులు ప్రతి విషయంలో అందుబాటులో ఉంటారని ఐపీఎస్ అన్నారు . గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ట్రైన్ ఐపీఎస్ తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తామని వారు అన్నారు . అవగాహనతో ప్రజలు ప్రమాదాల భారీన పడకుండా తమతో పాటు తమ కుటుంబాలను రక్షించుకోవాల్సిందిగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన డిఇఓ

**మధిర,జూన్24(మనం న్యూస్):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దెందుకూరు హెచ్ డబ్ల్యు ను ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి అధికారి సోమశేఖర్ శర్మ ఆకస్మికంగా సందర్శించారు. మన ఊరు- మన బడి పథకం ద్వారా పూర్తిచేసుకుని ప్రారంభించబడిన అన్ని పనులను స్వయంగా పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందినవా? లేదా ? వాకబు చేసి అందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పిల్లలతో ఇంటరాక్ట్ అయ్యి అనేక ప్రశ్నలు వేసి జవాబులను రాబట్టి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోట విజయశాంతి దంపతులు చేస్తున్న కార్యక్రమాలకు వారికి అభినందనలు తెలియజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న దృష్ట్యా త్వరలోనే వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పద్ధతిలో ఏర్పాటు చేస్తామని డీఈవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. వినోద్ రావు, మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ , గ్రామపంచాయతీ సర్పంచ్ కోట విజయశాంతి వెంకట కృష్ణ , గ్రామ పెద్దలు చుంచు



సత్యనారాయణ ,పాఠశాల ఉపాధ్యాయులు జి కిరణ్ కుమార్, స్కావెంజర్ ప్రమీల, తదితరులు ఉన్నారు.

# టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర

## పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ .జి .రవి



**ఇల్లందు, జూన్ 24 (మనం న్యూస్):** టేకులపల్లి కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ టేకులపల్లి మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్ నేతృత్వంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్. జి .రవి. టేకులపల్లి పట్టణ గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు, ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన మేలును గురించిన (డిక్లరేషన్ )సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, ఒక ఇంట్లో అర్హులైన దంపతులు ఇద్దరికీ 5000 రూపాయల వృద్ధాప్య పెన్షన్, తెల్ల కార్డున్న ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ, పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇల్లుల మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9 రకాల నిత్యావసర సరుకుల (రేషన్) పంపిణీ , నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ,



ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు 25 వేల గౌరవ పెన్షన్, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతీకి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేత, కేజీ టు పీజీ ఉచిత విద్య , తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, టేకులపల్లి మండల కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు ఆకారపు స్వప్న, సురేష్, నరేష్, ధర్మ, అర్జున్,ఇల్లాాదు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానాల శ్రీనివాస్, పసిక తిరుమల్, సత్యనారాయణ, ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్ ధరావత్ కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ బి ఎన్ గోపాల్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ అరవిందస్వామి, సూరజ్,ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాషా,జమీర్, ప్రసాద్ పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన తహశీల్దార్

**ఏన్కూరు, జూన్ 24(మనం న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక తహసిల్దార్ ఎండి .ముజాహిద్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు శుక్రవారం అడిషనల్ కలెక్టర్ మధుసూదన్



పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఆయన పలు సూచనలు చేశారు. దీంతో అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని రిజిస్టర్లు, స్టాక్, మధ్యాహ్న భోజన వంటను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏ.శైలా, పంచాయతీ సెక్రటరీ పి.శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలకు ట్యాబ్ ల పంపిణీ

**ఏన్కూరు, జూన్ 24(మనం న్యూస్):** మండలంలోని 38 ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత ట్యాబ్ లను ఎంఈఓ దుగ్గిరాల జయరాజు స్థానిక రైతు వేదికలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఈ ట్యాబ్ లను ఉపయోగించి పాఠశాల్లోని విద్యార్థుల అడ్మిషన్ వివరాలను, విద్యార్థులకు నిర్వహించే పరీక్షలకు సంబంధించిన సమ్మేటివ్



మార్కులను ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించడం, రోజువారి హాజరును జిల్లా కార్యాలయానికి పంపించడంతో పాటు ఇతర ఆన్ లైన్ సమాచారాలను తెలుసుకునేందుకు ఉపయోగపడతాయని తెలియజేశారు. పాఠశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఈ ట్యాబ్ లలో భద్రపరచవచ్చని తెలియచేశారు. ఈ ట్యాబ్ లు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయోగపడతాయని ఉద్దేశంతో ప్రభుత్వం వీటిని అన్ని పాఠశాలలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో అశోక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలా, సిఆర్పిలు కృష్ణ ప్రసాద్, శివాజీ, సుమన్, ఐయిఆర్పి సాంబయ్య, శైలజ, సిసిఓ లత, ఎంఐఎస్ హరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలను సందర్శించిన సివిల్ జడ్జి

**ఏన్కూరు, జూన్ 24(మనం న్యూస్):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జావేద్ పాషా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. మరుగుదొడ్లు, తరగతి గదులు, మంచినీటి సౌకర్యాలను పరిశీలించారు. త్వరలోనే విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించిన జడ్జి

**మధిర, జూన్24(మనం న్యూస్)**:మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజీ తో పాటు ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను మధిర జడ్జి కార్తీక రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్నటువంటి



బాత్రూంలను పర్యవేక్షించి అమ్మాయిలకి, అబ్బాయిలకి వేరువేరుగా ఉన్నాయ అని వాటి పరిశుభ్రతను గమనించి లోపాలను సరిదిద్దుకోవడానికి సిఫారసు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, అధ్యాపక బృందం,మధిర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో పొంగులేటి అనుచరులు సమావేశం

## కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలి : జారే



**దమ్మపేట, జూన్ 24(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో పొంగులేటి క్యాంప్ కార్యాలయము నందు అశ్వరావుపేట నియోజకవర్గం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజులై మొదటి వారంలో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేని శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కాబోతున్న తరుణంలో నియోజకవర్గ నాయకులు జారే ఆదినారాయణ అధ్యక్షతన సన్నాహక సమావేశం పొంగులేటి ముఖ్య అనుచరులతో జరిగింది. ఈ సందర్భంగా జారే మాట్లాడుతూ జూలై మొదటి వారంలో సుమారు మూడు లక్షల నుండి నాలుగు లక్షల మంది కార్యకర్తల సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరరబోతున్నారని అందుకుగాను దమ్మపేట మండలంలో ఉన్నటువంటి పొంగులేటి అభిమానులు నాయకులు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు పెద్ద మొత్తంలో ఖమ్మంలో జరిగేటటువంటి బహిరంగ సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు, అలాగే దమ్మపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పానుగంటి సత్యం, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, కక్కిరాల రమేష్, చిన్న శెట్టి చిట్టిబాబు, కందుల వెంకటేశ్వరరావు లను కలిసి పార్టీ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కారం ఎంపీటీసీ నాయుడు శ్రీను యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, చిన్న శెట్టి యుగంధర్, పర్వతనేని ప్రసాద్, ఎరగొర్ల రాధయ్య, సాయిల నర్సి, రావు పండు, పసుమర్తి పెద్దబాబు, సంగసాని శ్రీధర్, అన్నారుపు నాగేంద్ర, చక్రాల మల్లేశ్వరావు, ముళ్ళపూడి వెంకట్రావు,రొయ్యల కుమార్, జట్టి వెంకటేశ్వరరావు, చినశెట్టి మధు పూనెం వెంకటేశ్వరావు, పెనుబల్లి సురేష్, గుండే రామచంద్ర రావు కట్టం బాలు, కోడె బాలకృష్ణ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు..

# సాధారణ బదిలీలపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ కలిసిన టిజిఓ నాయకులు



**దమ్మపేట, జూన్ 22 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను జిల్లా సంఘం అధ్యక్షులు వెంకట పుల్లయ్య జిల్లా కార్యదర్శి విజయ్ ఉపాధ్యక్షులు డాక్టర్ మన్యం రమేష్ బాబు కలిసి కొత్తగూడెం జిల్లాకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల ఆఫీసుకు స్థలం కేటాయించాలని, సాధారణ బదిలీలు చేపట్టాలని కోరినట్లు దమ్మపేట మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలియజేశారు. అదే విధంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# సింగరేణిలో స్వచ్ఛతా వారోత్సవాలు




**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 24 (మనం ప్రతినిధి) :** సింగరేణి కాలరీస్ కంపెని వ్యాప్తంగా అన్ని ఏరియాలల్లో స్వచ్ఛతా పక్షోత్సవాలను ఈనెల 16 నుండి 30 వ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లను అన్ని ఏరియాల్లో చేసింది. ఇందులో భాగంగా ఈరోజు ఎన్విరాన్మెంట్ మరియు ప్రాజెక్టు ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆద్వర్యంలో స్వచ్ఛతా పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రాజెక్టు ప్లానింగ్ కే కొండయ్య మాట్లాడుతూ, బాల్యంలో చదువుకున్న విధంగా మనమందరం కలసికట్టుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , అంతేకాకుండా మన ఇంటి పరిసరాలల్లో పని చేసే కార్యాలయాల్లో విధిగా పరిశుభ్రతను పాటిస్తూ భావితరాల భవిషత్తును దృష్టిలో ఉంచుకొని ముందు తరాల వారి మనుగడ ఆరోగ్యవంతంగా ఉండేలా జీవించాలని తెలియజేసారు. జనరల్ మేనేజర్ ఎన్విరాన్మెంటల్ జెవిఎల్ గణపతి ప్లాస్టిక్ వాడకం నిషేధం పూర్తిగా సాధిస్తే ప్రకృతికి ఎంతో మేలు చేసిన వాళ్ళం అవుతామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎ జి ఎం (పి పి)కే సాయిబాబా ఎజిఎం పంకజ్, ఎజిఎం రఘు కుమార్ , ఫైజల్ రహ్మాన్ , జి శ్రీకాంత్ , శివ కుమార్ కమ్యూనికేషన్ సెల్ ఆఫీసర్ , డిపార్ట్మెంట్ అధికారులు , ఉద్యోగులు , మరియు సిబ్బంది అందరూ కలసి పరిసరాలను పరిశుభ్రం చేసి మొక్కలను నాటడం జరిగింది .

# అన్నికార్మిక సంఘాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి

## జి ఎల్ బి కే ఎస్ ప్రధాన కార్యదర్శి జే. సీతారామయ్య



**ఇల్లందు, జూన్ 24 (మనం న్యూస్):** సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు జరిపేందుకు డి.వై.సిఎల్ సి(సెంట్రల్)వద్ద జరగాల్సిన కార్మిక సంఘాల సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు రాత్రి ఎన్నికల అధికారి తెలియజేశారని, ఎన్నికలుజరగకుండా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం జరిగినట్లు తాము భావిస్తున్నామని జి ఎల్ బి కే ఎస్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి జే.సీతారామయ్య పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పుడు సింగరేణిలో ఎన్నికలు జరిపేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా లేరని యాజమాన్యం,తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘంలు తెరవెనక ఉండి వాయిదా వేయించాయని ఆయన ఆరోపించారు. ఎన్నికలు జరిగే అవకాశం లేనందున కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణిలో ఉన్న అన్నికార్మిక సంఘాలకు ఒకే విధమైన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన ఇల్లందు ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి ఎన్నికల కాలపరిమితి 2 సం.రాలు ఉండాలని అర్హత కలిగిన 14 కార్మిక సంఘాలకు 10 సంఘాలు అభిప్రాయాలను చెప్పారని సెంట్రల్ కార్మికశాఖా నుండి 2 ఏండ్ల కాల పరిమితికే వచ్చిందని తెలిపారు. యాజమాన్యంకు 2 ఏండ్లు ఇష్టం లేదని అందుకే 4 సం.రాలు ఉండాలని కోరిందని చెప్పారు. దీనిపై జూన్ 13 సమావేశంలోనే ఎన్నికల అధికారి2ఏండ్లుఉంటుందనిస్పష్టం చేశారని తెలిపారు. యాజమాన్యంతో కలిసి తెలంగాణ.బొగ్గుగనికార్మికసంఘం,ఎఐటియుసి,ఐఎన్ టియుసిలు నాలుగేళ్ల కోసం ప్రయత్నం చేస్తామని చెప్పారు. యాజమాన్యంతో కలిసి సంఘాల వైఖరి వల్ల జూన్ 13 న ఎన్నికల ప్రకటన విడుదల చేయలేదని ఆయన అన్నారు. 2019లోనే గుర్తింపు ఎన్నికలు జరగాలని కార్మికుల సమస్యల పరిష్కారంలో 4 ఏండ్లుగా యూనియన్ ల ప్రాతినిధ్యం లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు జరిగే వరకు 1998కి ముందున్న పద్ధతిలో అన్ని కార్మిక సంఘాలను సమస్యల పరిష్కారానికి పిలవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, జిల్లా కార్యదర్శి రాంసింగ్ నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఎల్.రవి,పి. లింగయ్య,మందలక్ష్మినారాయణ,సక్కు,బియ్యాన్ని కాంతారావు పాల్గొన్నారు.

# కొత్త డ్రామాకు తెరలేపిన టిబిజీకేఎస్ : కె సారయ్య



**ఇల్లందు జూన్ 24 (మనం న్యూస్):** జాతీయ సంఘాలు కేంద్ర మంత్రితొ అయిదు సంఘాలు మాట్లడి నూతన వేతనాలకు ఉత్తర్వులు జారీచేయిస్తె కోలిండియా చైర్మన్ కృషితో వస్తున్నాయని టీబీజికేఎస్ అనడం కొత్త డ్రామా అని ఇల్లందు సింగరేణి కార్మిక సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ సంఘాల సాదించిన ఒప్పందమని, ఇది కార్మికుల విజయం ఇది కార్మికులు గమనీస్తున్నారు తెలిపారు. కవిత, వెంకట్రావు కెంగర్ల మల్లయ్య కృషి అనడం సరికాదని, తప్పుడు ప్రకటన లు మానుకోండని సూచించారు.

# సింగరేణి పరిసర ప్రాంత భూముల పరిశీలన





**ఇల్లందు, జూన్ 24 (మనం న్యూస్):** కోయగూడెం ఓపెన్ కాస్ట్ ఏరియాలో అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ (సెంట్రల్ విభాగం) కైలాష్ బీన్ రావు ఐ ఎఫ్ ఎస్హైదరాబాద్ రీజియన్ శనివారం ఏరియా జీఎం జాన్ ఆనంద్ తో కలిసి కోయగూడెంలో పర్యటించారు. తొలుత గా ఏరియాకు విచ్చేసిన ఏ ఐ జి ఎఫ్ ( సి) కైలాష్ భీమ్రావు బావర్కు ఏరియా జిఎం. అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా కోయగూడెం ఓపెన్ కాస్ట్ ను సందర్శించి పరిశీలించారు ఓపెన్ కాస్ట్ వ్యూ పాయింట్ నుండి ఆయా గనులలో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను పరిశీలించారు ఏరియాలో పని ప్రదేశాలలో పర్యటించి పర్యావరణ నిబంధనలను అమలు పరుస్తున్న తీరుని గని ఫ్లడ్ ప్రొటెక్షన్ బాండ్ను పరిశీలించారు.అనంతరం కోయగూడెం ఓసి ప్రాంతం సందర్ వె ఖక్కలు నాటారు. ఈకార్యక్రమంలో సింగరేణి ఫారెస్ట్ అడ్వైజర్ సురేంద్ర పాండే, జిఎం ఎస్టేట్స్ రవిప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, గని మేనేజర్ సౌరబ్ సుమన్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, హరి నారాయణ కార్పొరేట్ ఎన్విరాన్మెంట్, ఏరియా ఎస్టేట్ అధికారులు మహేశ్వర్,శివ కుమార్, తార్య నాయక్, ఎఫ్ డి ఓ అప్పయ్య, యాఫ్ ర్ ఓ రెహమతుస్సేన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లక్ష లోపు రుణాలను తక్షణమే మాఫీ చేయాలి

## తహశీల్దార్‌కు తెలంగాణ రైతు సంఘం వినతి

**నేలకొండపల్లి, జూన్ 24(మనం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రుణమాఫీని తక్షణమే చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ ధారా ప్రసాదుకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రుణమాఫీ హామీ ఇచ్చి ఐదేళ్లు కావస్తున్న నేటికీ అమలు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణాలు అందించాలని, పెరిగిన వ్యవసాయ ఖర్చులు పెట్టుబడుల నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల కొనుగోలులో రాయితీలు పెంచాలని, అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు, మందడపు మురళీకృష్ణ, మారుతి కొండలరావు, బెల్లం లక్ష్మి, బండి రామమూర్తి, డేగల వెంకటేశ్వరరావు, శివరాజు, లక్ష్మయ్య, సిరికొండ వెంకటరావమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ పట్టణాన్ని ఆధునీకీకరిస్తాం

**– నాలుగేళ్లలో చాలా పనులు చేశాం**
**– సీఎం కేసీఆర్ చలవతో రూ.25కోట్లు మంజూరు**
**– వచ్చే 4నెలల్లో అంతర్గత దారులు, డ్రైనేజీల నిర్మాణం**
**– డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**



**మరిపెడ, జూన్ 24(మనం న్యూస్):** భవిష్యత్ తరాలకు సుందరమైన మరిపెడ పట్టణాన్ని అందిస్తామని, నాలుగేళ్ల క్రితం మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న మరిపెడను మునిసిపాలిటీగా మార్చుకుని తక్కువ కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం ఆయన మరిపెడ మునిసిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 2, 15,11, 08, 09, 10, 05 వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయా వార్డుల్లో నెలకొని ఉన్న సమస్యలు తెలుసుకుని వచ్చే నాలుగు నెలల్లో అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. కరోనా కారణంగా రెండేళ్ల పాటు పనులు నిలిచిపోయాయని, లేకపోతే ఇప్పటికే పూర్తి స్థాయిలో పనులు పూర్తి అయ్యేవన్నారు. కొత్త మునిసిపాలిటీగా ఏర్పడ్డాకా తొలుత రూ.20కోట్లు మంజూరు చేయించానని, వాటితో పట్టణంలోని డివైడర్, ఆడిటోరియం, మోడల్ మార్కెట్, సెంట్రల్ లైటింగ్, పలు అంతర్గత రహదారులు, డ్రైనేజీలు వేసుకున్నామన్నారు. కొత్త పట్టణానికి ఆదాయం తక్కువగా ఉందని ప్రజల అవసరాల మేరకు నిధులు ఇవ్వాలని సీఎం కేసీఆర్ కు విన్నవించగా మానుకోటలో మరిపెడ పట్టణానికి మరో రూ.25కోట్లు మంజూరు చేశారన్నారు. పట్టణ అభివృద్ధి కోసం పాలకవర్గం అహర్నిషలు కృషి చేస్తోందని, పట్టణ ప్రగతిలో భాగంగా ప్రకృతి వనాలు, హరితహారం, మినిపార్కు, ఓపెన్ జిమ్, వంటి కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించుకున్నామన్నారు. పట్టణంలో ఎక్కడా కూడా పారిశుధ్యం సమస్య తలెత్తకుండా కోట్లు వెచ్చించి చెత్త వాహనాలు, డంపింగ్ యార్డు, వార్డు అధికారులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అదే విధంగా పట్టణంలో మరో రూ.1.20లక్షతో మోడల్ మార్కెట్, రూ.1.30లక్షలతో పార్కు, రూ.1కోటితో అన్ని ఏర్పాట్లతో కూడిన వైకుంఠధామాన్ని నిర్మించుకుంటున్నామన్నారు. అదే విధంగా మాకుల దేవస్థానానికి పర్యటక శోభ తెచ్చే విధంగా మాకుల చెరువును మిని ట్యాంక్ బండ్ గా మారుస్తామని, అందుకు గానూ రూ.2కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రానున్నా నాలుగు నెలల్లో పట్టణంలోని అన్ని అంతర్గత రహదారులను, డ్రైనేజీలను నిర్మిస్తామని, ఇప్పటికే కార్గిల్ సెంటర్ వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించామన్నారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో ఒక్కో వార్డులో రూ.67లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. భవిష్యత్ తరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి పట్టణాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందని, క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తున్నామని గడగడపకు బీఆర్ఎస్ పథకాన్ని అందించానని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంతలా అభివృద్ధి, సంక్షేమం చేయలేదని, ప్రజల కోసం నిరంతరం పాటు పడే తనకే నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే ఇన్నేళ్లు కొనసాగానని, ప్రజలే తనకు కొండంత బలమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, ఆయూబ్ పాషా, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అద్యక్షడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, కౌన్సిలర్లు శ్రీను, రేఖ లలితా వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి భద్రయ్య, పానుగోతు సుజాత వెంకన్న, బోడ పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీనివాస్, కిషన్, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, హతిరాం, ఎడెల్లి పరశురాములు, బయ్యు భిక్షం, గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి, కౌసల్య గణేష్, కోఆప్షన్లు షేక్ మక్సూద్, ఖైరున్ హుస్సేన్, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు గంట్ల మహిపాల్ రెడ్డి, గంధసిరి కృష్ణ, సుమంత్, తిరుపతి, నరేష్, సంతోష్, వస్రాం, మునిసిపల్ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల సమస్యలు పరిష్కరించాలి

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామ సర్వే



**మహబూబాబాద్, జూన్ 24 (మనం న్యూస్) :** గ్రామ పంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామాల సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం మాదా పురం, ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీలను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుని గంటి రాజన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో ఆయా గ్రామాల ప్రజలు తమ గ్రామాల సమస్యలను సర్వ బృందం ముందు వెల్లడించారు. తమ గ్రామాల్లో కట్టుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు బిల్లులు రావడం లేదన్నారు . గ్రామాలలో కాలనీలలో మిషన్ భగీరథ కొత్త పైపులై వెయ్యలేదు పాత పైపులు ఉన్న గృహాలకే కొత్త కనెక్షన్ ఇచ్చారని పైపులైన్ లేని గ్రామాల కాలనీల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. గ్రామాలలో చేపట్టిన ఉపాధి పనులు చేసినప్పటికీ సంవత్సరం నుండి డబ్బులు రావడం లేదు అని ప్రజలు మొరపెట్టుకున్నారు .తండాల లో గృహ నిర్మాణం చేస్తుండగా గ్రామపంచాయతీ అనుమతి లేదని కరెంటు మోటార్లు కనెక్షన్ తొలగించారని తెలిపారు . తెలంగాణ ప్రభుత్వం 100 యూనిట్ల వరకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పినప్పటికీ తమ గ్రామాల్లో అమలు చేయడం లేదని తెలిపారు. గ్రామాలలోని వివిధ కాలనీలలో మురికి కాలువలు లేకపోవడంతో రోడ్లపైనే నీళ్లు వస్తున్నాయని చెత్తాచెదారం పేరుకుపోతుందని అంటూ వ్యాధులు సోకే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ గృహాలు రాలేదని బీసీ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు .దళిత బంధు కూడా తమ గ్రామస్తులకు దక్కలేదని అన్నారు . విద్యుత్ బిల్లును చెల్లించడం లేదని గిరిజన మహిళపై కేసులు బనాయించారని కరెంట్ కనెక్షన్ తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు . ఆ గ్రామాల ప్రజలు మరికొన్ని సమస్యలపై ప్రజాసంఘాల బృందానికి తమగోడు వెళ్లబోసుకున్నారు. గ్రామస్తులు విన్నవించిన సమస్యలను ప్రజా సంఘాల నాయకులు సానుకూలంగా విన్నారు .ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు బోడ మాజీ,ఇస్లావత్ సుక్క, బోడ విజయ, ఇస్లావత్ పద్మ సురేష్ లక్ష్మి, పంది శ్రీను, వెంపటి యాకయ్య, రామస్వామి ఉన్నారు.

# మనం మహబూబాబాద్

## ఎస్సీ బాలికల వసతి గృహాన్ని మార్చాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు




**కురవి, జూన్ 24(మనం న్యూస్) :** కురవి మండల కేంద్రము లో ఉన్న ఎస్ బాలికల వసతి గృహాన్ని వేరే భవనం లోకి మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ,అనంతరం ఇంచార్జ్ ఎమ్మార్వో రఫీ ఉద్దిన్ కి వినతి పత్రం అందించారు .. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఎస్సీ బాలికల హాస్టల్ కి సొంత భవనం లేక విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానితో పాటు ఉన్న పాత భవనం వర్షం పడితే కురవడం తో పాటు ఆ భవనం పెచ్చులు ఊడి విద్యార్థినిలు మీద పడుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు కురవి మండలం ఏర్పడి ఇన్ని సవత్సరాలు అవుతున్న కనీసం హాస్టల్ కి సొంత భవనం లేక పోవడం ఏంటని ప్రశ్నించారు ప్రస్తుతం ఉన్న భవనం టిఆర్ఎస్ నాయకుడిది కావడం వల్ల భవనం లో ఎన్ని సమస్యలు ఉన్న దాంట్లో నే కొనసాగిస్తున్నారు అని విమర్షించారు తక్షణమే వేరే భవనం లోకి మార్చకుంటే విద్యార్థుల తో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వతంగా నిలిచేలా సేవలు ఉండాలి

### – వాసవి క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంపా శ్రీనివాస్



**తొర్రూరు, జూన్ 24 (మనం న్యూస్):** సమాజం గుర్తుంచుకునేలా... శాశ్వతంగా నిలిచేలా సేవలు ఉండాలని వాసవి క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంపా శ్రీనివాస్ పేర్కొన్నారు.తొర్రూరు వాసవి క్లబ్, వనితా క్లబ్ ల సంయుక్త నిర్వహణలో డివిజన్ కేంద్రంలో డాన్ టు డస్క్ పేరిట శనివారం ఉదయం నుంచి సాయంకాలం వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ లో 'అమ్మకు వందనం' పేరిట నిర్మించే భవన నిర్మాణ పనులకు వాసవి క్లబ్, వనితా క్లబ్ ల ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ పరిమళ తో కలిసి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంపా శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అంతకుముందు డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఇరు క్లబ్ ల ఆధ్వర్యంలో దేశ సరిహద్దుల్లో సేవలందించిన విశ్రాంత జవాన్లను సత్కరించారు. రైతుబంధు పేరిట పలువురు రైతులకు వ్యవసాయ పరికరాలు, మందులు పంపిణీ చేశారు. నిరుపేద ఆర్యవైశ్యులకు నిత్యావసర సరుకుల కిట్లను, నిరుపేద మహిళలకు చీరలను అందజేశారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షుడు వజినెపల్లి అనిల్ కుమార్, వనితా క్లబ్ అధ్యక్షురాలు వజినెపల్లి దీపల నిర్వహణలో చేపట్టిన కార్యక్రమంలో గంపా శ్రీనివాస్ కీలక ఉపన్యాసం చేశారు వాసవి క్లబ్ అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ...వాసవి క్లబ్ ప్రతినిధుల జన్మదిన, వివాహ వార్షికోత్సవాలను పురస్కరించుకొని 73 సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు, శతమానం భవతి పేరిట పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గోశాలను దత్తత తీసుకొని మూగజీవులకు అవసరమైన పశుగ్రాసం, దాణా, మందులు వితరణ చేసినట్లు గుర్తు చేశారు. 430 సభ్యత్వాలతో వాసవి క్లబ్ పటిష్టమైన స్థితిలో ఉందని, ఇంటర్నేషనల్ క్లబ్ గుర్తింపు, గోల్ మెడల్ పొందేందుకు అన్ని అర్హతలు సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ గార్లపాటి వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ గార్లపాటి నిఖిల్, వాసవి క్లబ్ జిల్లా బాధ్యుడు ప్రొద్దుటూరి గౌరీ శంకర్, రీజియన్ కార్యదర్శి బాదం నాగరాజు, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి చిదిరాల నవీన్కుమార్, కోశాధికారి చీదర మహేష్, వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి చీదర నీలిమ, కోశాధికారి చిదిరాల గీత, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మచ్చ సోమయ్య, వాసవి క్లబ్ సీనియర్ ప్రతినిధులు వేమిశెట్టి కిషోర్, గోపారపు రామా ఉపేందర్ , బిజ్జాల అనిల్, చలువాది సత్యనారాయణ, బిజ్జాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.